శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జొన్నవాడ కామాక్షితాయికి పదిలక్షలతో పచ్చలహారం



**బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి రైల్వేకోడూరుకి చెందిన తోటసాయి దంపతులు పదిలక్షల ముపై ఒక ౭ వేల రూపాయాలు పచ్చలు ఎర్రలు,ముత్యాలచే పొదగబడిన బంగారు అభరణం బహుకరించారు.ఈ సందర ్భంగా తోటశివసాయి మాట్లా డుతు తన కుమార్తె ముక్కోబడి కారణంగా అమ్మవారికి ఈ హారాన్ని బహుకరించినట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపార్ఘుల గిరికృష్ణ అతిధులను ఆలయ మర్యా దలతో స్వాగతించి వారి గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి వారికి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేదశ్వీరచనం అందజేశారు.

## మోహిని అలంకారంలో శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు



**బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం నగరపాలక పంచాయితీలోని కాశీపాళెంలో కొలు వైవున్న శ్రీ ఆర్యవైశ్య మహాల క్ష్మమ్మ అమ్మ వారి సన్నిధిలో జరుగుతున్న శరన్న వరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు మోహిన అలంకారంలో భక్తు లకు దర్శన మిచ్చారు.భక్తులు పెద్దఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు తన్నీరు పెంచలయ్య భార్య సులోచనమ్మ సన్స్,కీర్తీ శేషులు తన్నీరు నం సింహారావు జ్ఞాపకార్ధం భార్య సుజాత ,తన్నీరు సు ధాకర్‌రావు,భార్య స్వర్ణలత వ్యవహారించారు. పూ లంగిసేవ తదుపరి ప్రసాద వినియోగం చేశా రు. ఈకార్యక్రమంలో కళ్యాణ వెంకటేశ్వర మార్కెండేయ వారిచే కోలాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గజలక్ష్మీ అలంకారంలో కన్యకాపరమేశ్వరి



**నెల్లూరు,అక్టోబరు24 ప్రభాతవార్త-విద్య** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని స్థానిక స్టౌన్‌హౌస్‌పేటలో వెలసి ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు సోమవారం గజలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అలంకారానికి ఉభయకర్తలుగా ప్రతి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్ధం ఆయన ధర్మ పత్నిసత్యవతి వ్యవహరించారు. అమ్మవారికి అర్చక స్వాములు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు వితరణ చేశారు. ఆలయ గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వార కానాద్ మాట్లాడుతు అమ్మవారి శరన్నవరాత్రులు విజయవంతంగా చేసేందుకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## రాజరాజేశ్వరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన కామాక్షిదేవి



**సంగం అక్టోబర్ 24 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న శరన్న వరాత్రి వేడుకలలో భాగంగా కామాక్షి తాయి రాజరాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసా దాలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా తాటికొండ శ్రీనివా సు లు, గీతమ్మ వ్యవహారించారు. ఆలయ కమీటి వారు కార్యక్రమాలను పర్య వేక్షించారు.

## బంగారు చీర అలంకారంలో శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు



బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని కాశీపాళెంలో శ్రీ ఆర్య వైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు బం గారు చీర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చా రు.ప్ర త్యేకంగా పూలంగిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు అచ్యుత్ సుబ్బారావు,అచ్యుత్ లక్ష్మీ కాంతమ్మ జ్ఞాపకార్ధం కుమారుడు అచ్యుత్ శివప్ర సాద్-సురేఖ,కుమారులు వ్యవహారించా రు.భక్తులు పెద్దఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈకార్యక్రమాన్ని ఆలయ కమీటి అద్యక్షులు బండారు వేణుగోపాల్, కార్యదర్శలు సరాబు వెంకట నాగేశ్వరరావు, అమర్తలూరు రాజారమేష్ ,కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

## సురేంద్ర కుమార్తె లిఖితను పరామర్శించిన ఎంపి బీద మస్తాన్‌రావు



**కావలి, అక్టోబరు 24 ప్రభాతవార్త** చెన్నై అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర కుమార్తె లిఖితను మంగళవారం రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు పరామర్శించారు. లిఖితకు చేస్తున్న వైద్యంపై అపోలో హాస్పిటల్స్ సౌత్ ఇండియా హెడ్ నవీన్‌రెడ్డితో చర్చించారు. అనంతరం సురేంద్ర కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం

## రాష్ట్ర ఉద్యోగులకు డిఏ ప్రకటించటం హర్షనీయం

**నెల్లూరు,అక్టోబరు24 ప్రభాతవార్త-విద్య** దసరా పండుగను పురస్కరించుకుని రా ష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డిఏ ప్రకటిం చటం హర్షనీయమని వైఎస్‌ఆర్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవి.నారాయణరాజు, షేక్ మునీర్ జాన్‌లు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు డిఏ పెంపు వలన ఉద్యోగుల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతు న్నాయని, 3.64శాతం డిఏ మంజూరుచేయ్యాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వటం సంతోష దాయకమన్నారు. అలాగే అపరిష్కృతంగా ఉన్న సమస్యలను కూడా ముఖ్యమంత్రి త్వరితగతిన పరిష్క రించాలని వారు కోరారు.

## దసరా వేడుకల్లో జిల్లా ఎస్పీ





నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 24, ప్రభాతవార్త నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా విజయదశమి వేడుకలను జిల్లా ఎస్పీ డాక్టర్ కే.తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత క్యాంపు కార్యాలయం ఎస్‌బీ, అనంతరం పురాతన, నూతన జిల్లా పోలీసు కార్యాలయం, తదుపరి మోటారు ట్రాన్స్‌ఫోర్స్ కార్యాలయం నందు కుటుంబ సమేతంగా ఆయుధపూజ నిర్వహించి పోలీసు ఆయుధాలకు, పోలీసు వాహనాలకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆయుధ పూజ పురాతన కాలం నుంచి అనాధిగా ఆచరిస్తున్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అది చెడుపై విజయానికి నాందిగా విజయదశమి నిర్వహించుకుంటామని పేర్కొన్నారు. ఈ విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి యొక్క కుటుంబ సభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని, ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది అందరికి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయుధ పూజను ఘనంగా నిర్వహించి, పోలీసు సిబ్బంది, అధికారులందరికి తీర్ధ ప్రసాదాలు అందించారు. సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లా పోలీసు కార్యాలయంలోనే విజయదశమి రోజున క్యాంటీన్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి. జిల్లా వ్యాప్తంగా దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, నవరాత్రి ఉత్సవాలు జరిగే అమ్మవారి ఆలయాలు, ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దేవాలయాలకు దర్శనం నిమిత్తం వచ్చే భక్తులు ప్రతి ఒక్కరూ తప్పకుండా పోలీసు వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పాలసోసైటీలలో ఆదాయం సభ్యులకే ఎండి కృష్ణమోహన్



**సంగం అక్టోబర్ 24 ప్రభాతవార్త** పాలసోసైటీలలో వచ్చే ఆదాయం సభ్యులకే ఇవ్వడం జరుగుతుందని విజయడైరి ఎండి కృష్ణమోహన్ తెలిపారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెంలోని విజయా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకారసంఘంలో అద్యక్షులు దేగా వెంకయ్య అద్యక్షతన పాడిరైతులకు విజయదశమి బహుమతి అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతు అన్నారెడ్డిపాళెంలోని విజయా పాల ఉత్పత్తిదారుల సహకార పరస్పరసహకార సంఘం గత 20 సంవత్సరాల నుండి సొసైటీలో సభ్యులకే వచ్చిన ఆదాయాన్ని అనేక రకాలుగా పంపిణి చేస్తు ముందుకు వెళుతుందని అన్నారు. ఉదయం 150 లీటర్లు, సాయింత్రం 130 లీటర్లు డైరికి వారు సరఫరా చేస్తున్నారని తెలిపారు. విజయా డైరీ కరోనా వల్ల సుమారు 3 సంవత్సరాలు కొంత నష్టాలు చవిచూసినా ప్రస్తుత సంవత్సరం ఆదాయంలోనే నడుస్తుందని తెలిపారు. అనంతరం పిఅండ్ఐ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతు ప్రవేటు డైరీలకు పాలుపోస్తే అందులో ఆదాయం రైతులకు రాదని అన్నారు. పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలను అభివృద్ధి చేసుకుంటే ఆదాయం రైతులకు వస్తుందని తెలిపారు.అన్నారెడ్డిపాళెం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాలను అభివృద్ధి చేసుకుంటే పాడి రైతులకు ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు.ఈ సందర్భంగా 40 మంది రైతులకు బహుమతులు అందజేశారు. అలాగే 60 మంది వినయోగదారులకు కూడా బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో అద్యక్షులు దేగా వెంకయ్య, సిఎస్‌ఆర్ జి.శివయ్య, పొన్నలూరు శివకుమార్‌రెడ్డి, సూపర్‌వైజర్ పి .సుబ్రమణ్యం, సెక్రటరీ సుభాన్‌భాయి,పాడిరైతులు పాల్గోన్నారు.

## అంకాళ పరమేశ్వరీ సేవలో ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

**వేపినాపి(రాపూరు),అక్టోబరు24ప్రభాతవార్త** భక్తుల కోంగు బంగారంగా విరాజిల్లుతున్న వేపినాపి గ్రామ దేవత శ్రీ పోతుకోండ అంకాళమ్మ తల్లినిమంగళ వారం విజయదశమి పర్వదినం సందర్భంగా ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి దర్శించుకోని పూజలునిర్వహించారు. అమ్మవారి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డికి ఆలయ వ్యవస్థాక ధర్మకర్తలు పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, పాపకన్ను మధు రెడ్డిలు అర్చక స్వాములతో కలసి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరంవిక్రమ్ రెడ్డి అంకాళ పరమేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ అర్చక స్వామి బట్టేపాటిరాజా స్వామి, వేదపండితులు విక్రమ్ రెడ్డికి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేచి అమ్మవారి తీర్ధ ప్రసాదాలనుఆందజేశారు.



## ముగిసిన దసరా ఉత్సవాలు



అనుమనముద్రంపేట, అక్టోబర్24 ,ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని శ్రీకృష్ణ మందిరంలో గత పది రోజుల నుండి జరుగుతున్న దసరా ఉత్సవాలు మంగళవారం నా టితో ముగిసాయి. ఈసందర్భంగా ఏఎస్‌పేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అమ్మవారిని గ్రామంలోని అన్ని వీధుల్లో బాణాసంచా మోతలతో మేళతాళాలు , భాజాభజంత్రీల మధ్య గ్రామోత్సవం ని ర్వహించారు. అమ్మవారి గ్రామోత్సవం సంద ర్భంగాఅమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో పలు సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమాలను గ్రామస్తులను ఎంతో అలరించాయి. అనంతరం బస్టాండ్ సమీపంలో ఉన్న జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఏఎస్‌పేటలోని శ్రీబాలచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గత వారంరోజులుగా ప్రత్యేక పూజలు చేశారు. ఆప్రాంతంలోని మహిళలు ఒక టీమ్‌గా ఏర్పడి ప్రత్యేక కోలాటం, భజనలు నిర్వహించారు. భక్తులను భజనలు ఆకట్టుకున్నాయి. అమ్మవారి గ్రామోత్సవం నిర్వహజంచారు. తొగట వీర క్షత్రియ యువకులు అమ్మవారి ఎదుట కత్తులతో సాంప్రదాయబద్ధంగాసేవ చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అంకాళ పరమేశ్వరీ దేవికి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారం



**వేపినాపి(రాపూరు),అక్టోబరు24ప్రభాతవార్త** భక్తుల కోంగు బంగారంగా విరాజిల్లుతున్న వేపినాపి గ్రామ దేవత శ్రీ పోతుకోండ అంకాళమ్మ తల్లికిమంగళ వారం విజయదశమి పర్వదినం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగాఉదయం అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం, పలు రకాలైన హోమాలను నిర్వహించారు. తదుపరి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి పూలాంగి సేవ చేసి అమ్మ వారికి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారం నిర్వహించారు. మద్యాహ్నంపెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమం, పలు రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికిలలితా సహస్ర నామ పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, పాపకన్ను మధు రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, తదితరులు అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.అలయ వంశపార్యపర్య అర్చకులు బట్టేపాటి రాజా స్వామి వేదపండితులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ పూజాకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు వరదబండి వెంకట సుబ్బారెడ్డి, తిరిపాలయ్య పెద్ద ఎత్తున భక్తులు వున్నారు.

## కోనలో వైభవంగా విజయ దశమి వేడుకలు ..అశ్వవాహనంపై శ్రీవారు

**పెంచలకోన(రాపూరు),అక్టోబరు24ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీఆధిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న దశరా శరన్నవారత్రోత్సవాలలో చివరి రోజైన మంగళవారం అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం 4 గంటలకు స్వామి,అమ్మవార్ల మూలవిరాట్‌కు అభిషేకం, అనంతరంపట్టువస్త్రముల సమర్పణ నిర్వహించి పూలాంగి సేవ చేశారు. అనంతరం స్వామి వారిని అశ్వ వాహనంపై వుంచి పారువేట ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శమి పత్ర పూజ నిర్వహించారు. ఉదయం 11 గంటలకు స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు గోనుపల్లి గ్రామంలో స్వామి వారిని అశ్వ వాహనంపై వుంచి గ్రామోత్సవం,పారువేటనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయక కమీషనర్ కె.జనార్ధన్ రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరుసీతారామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి వేదపండితులు, మాజీ పాలకమండలి సభ్యుడు నెల్లూరు శివకుమార్ రెడ్డి తదితరులున్నారు.

## విజయలక్ష్మి అలంకారంలో అన్నపూర్ణాదేవి



**వింజమూరు, అక్టోబర్24, ప్రభాతవార్త :** శ్రీ గంగా అన్నపూర్ణాదేవి సమేత శ్రీకాశీ విశ్వేశ్వం స్వామి ఆల యంలో శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా చివరిరోజు మంగళవారం అన్న పూర్ణాదేవి విజ యలక్ష్మి అలంకా రం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలు గురజాల కుటుంబ సభ్యులు ఉదయాన్నే ఆలయంలో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి సుప్రభా తసేవ, నైవేద్యం సమర్పించారు. సాయంత్రం గురజాల నివాసం నుండి ఉభయాన్ని బాణాసంచా మోతల మధ్య కోలాట నృత్యాల మధ్య ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వ హించారు.కార్యక్రమాలనుఆలయఅర్చకులు టి.వి. ఎన్.ఫణిశర్మ, సత్యనారాయణశర్మ, సుబ్రహ్మణ్యం శర్మ, నర్శింహాచార్యులు నిర్వహించారు.

# జగనాసుర వధతోనే ప్రజలకు మేలు



నెల్లూరు అక్టోబర్ 24, ప్రభాతవార్త-వైద్యం జగన్ అధికారంలో నుండి వైదొలగితేనే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడులు పేర్కొన్నారు. రాష్ట్ర పిలుపుమేరకు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి ఆదేశాలతో వారు జగన్ ఫ్లెక్సీలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి రమేష్‌చౌదరి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, సారంగం గున్నయ్య, మన్నేపల్లి రఘు, నెల్లూరు మురళీనాయుడు, బద్దెపూడి నరసింహగిరి, చెక్కసాయి సునీల్, హాజరత్‌నాయుడు, షంషుద్దీన్, కూకటి హరి, లక్ష్మీరెడ్డి, ఎన్ మదన్‌కుమార్‌రెడ్డి, బాపనపల్లి శశిధర్, ఒంటేరు శ్రీనివాసయాదవ్, బండి రమేష్, కోటిరెడ్డి, యానాదిరెడ్డి, చాంద్‌బాషా, కందిరాజు వెంకటసుబ్బరాజు, వాసిరెడ్డి చంద్రనాగ్, జిలాని, మిద్దె శ్రీనివాస్, పంత్రాంగి అజయ్, అద్దంకి కృష్ణ, సతీష్, బైనబోయన శేషు, శ్యామ్, తదతరులు పాల్గొన్నారు.

**కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో** వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వధతోనే రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని, అందులో ఎలాంటి అతిశయోక్తి లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని బాలాజీనగర్‌లోని గౌడ హాస్టల్ కూడలిలో చంద్రబాబుకు మద్దతుగా చేపట్టిన జగనాసుర వధకి ప్రజలు భారీగా తరలివచ్చారు. అనంతరం సైకో పోవాలి అని రాసిన కాగితాలను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రజారంజకమైన రామరాజ్యం రావాలంటే చంద్రన్న అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు నిరంతరం ప్రజా ప్రయోజనాల గురించి తప్ప ఇతం ఆలోచన లేని వ్యక్తన్నారు. అలాంటి నేతను కావాలనే కుట్రపూరితంగా జైల్లో పెట్టించారని మండిపడ్డారు. దీనిపై ఇప్పటికే ప్రజల్లో చర్చ మొదలైం దన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మాజీమంత్రి అనిల్‌కుమాన్ సంస్కారహీనంగా మాట్లాడుతు న్నాడని మండిపడ్డారు. తల పొగరుగా మాట్లాడుతున్న అనిల్‌కి త్వరలోనే తగిన గుణపాఠం చెప్పేరోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, అంచూరి జానకి, అంచూరి శ్రీనివాసులు నాయుడు, ఆకుల హనుమంతురావు, సుభాన్‌బాషా, నువ్వు నూరు శ్రీకృష్ణ, కాయల తిరుపతి పాల్గొన్నారు.

**రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం ఆధ్వర్యంలో**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగంలోని 47వ డివిజనులో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో రాత్రి 7గంటలకు గుప్తాపార్కు సెంటర్‌లో జగనాసుర వధ పేరుతో జగన్ ఫ్లెక్సీలను దహనం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ పాలనలో అరాచక, విధ్వంస పాలనకు తప్ప, అభివృద్ధి అనే పదానికి చోటు లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. సైకో జగన్ త్వరలోనే పోనున్నాడని అప్పుడు ఇంతకంటే ఇంకా ఎక్కువగా పండుగ జరుపుకుంటామని ఆయన అన్నారు.

**అవినీతి చెయ్యకుండానే అరెస్టు**

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో చంద్రబాబునాయుడు ఎలాంటి అవినీతికి పాల్పడకుండా అరెస్టు చేసి జైలుకు పంపించిన జగన్‌కి పుట్టగతులు లేకుండా పోతాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న లెక్చరర్స్ కాలనీలోని పెళ్ళకూరు నివాసం వద్ద లోకేష్ ఇచ్చిన పిలుపుమేరకు జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 14ఏళ్ళు సీఎంగా చేసిన చంద్రబాబునాయుడు దోపిడి పాల్పడాలంటే ఎంతో అవినీతికి పాల్పడి ఉండవచ్చని, జగన్ ఏడాదికి లక్షలాది కోట్లు దోపిడీ చేస్తూంటే, దాదాపు 5, 10లక్షల కోట్లు దోచుకో ఉండవచ్చన్నారు. చంద్రబాబు జగన్ లాంటి అవినీతిపరుడు కాదు కాబట్టే ఇనాడు అక్రమంగా జగన్ చంద్రబాబుని జైల్లో పెట్టించాడని ఆయన ఆరోపించారు. క్రిమినల్ ఆలోచనలు కలిగిన సీఎం జగన్‌ని త్వరలోనే ప్రజలు ఇంటిబాట పట్టించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కప్పిర శ్రీనివాసులు, కప్పిర రేవతి, నెల్లూరు మురళీనాయుడు, గ్రంధి శ్రీధర్, బాపనపల్లి శశి, దనాల మనోజ్, సాయిజయంత్‌రెడ్డి, శ్రీదేవి, బత్తల సుధాకర్‌రెడ్డి, మాచర్ల తేజ, పాల్గొన్నారు.

## క్వాట్జ్ కుంభకోణం జగన్‌కి వివరిద్దాం
## అవినీతిపరుడుగా మారిన హరినారాయణన్
## దమ్ముంటే సీబిఐకి లేఖ రాయాలి

**నెల్లూరు అక్టోబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ సీఎం జగన్‌తో అపాయింట్‌మెంట్ తీసుకుంటే నువ్వు టీడీపీ నేతలు అందరం కలిసి సైదాపురం క్వాట్జ్ కుంభకోణంపై ఆయనకు వివరిద్దామని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలు సవాల్ విసిరారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సమన్వయ కమిటీ అనంతరం వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల్లూరు జిల్లాలో ఒకరి మొఖాలు ఒకరు చూసుకునేందుకు ఇష్టపడని వైసీపీ నేతలు, కనీసం వాట్సాప్ మేసేజ్‌ల్లో కూడా ఫోటో చూసుకునేందుకు అసహ్యించుకునే నాయకులు క్వాట్జ్ దోపిడీకి మాత్రం ఏకమై మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి దోచేస్తున్నారన్నారు. సైదాపురం మండలంలో జరుగుతున్న క్వాట్జ్ దోపిడీపై పోరాడేందుకు టీడీపీ నాయకులు సిద్ధంగా ఉంటే, మాజీమంత్ర అనిల్‌కుమార్ విలేఖరుల సమావేశం పెట్టి సైదాపురంలో దోచేస్తోంది టీడీపీ నేతలని అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సైదాపురం మండలంలో క్వాట్జ్ దోపిడీ చేస్తున్న వారిని రాత్రి కలెక్టర్ పట్టుకుంటే తెల్లవారేలోగా వదిలేశారని, వారు ఏపార్టీకి చెందినవారో అనిల్ చెప్పాలన్నారు. రాష్ట్ర విజిలెన్స్ డిపార్టుమెంటు, జిల్లా ఎస్పీ, కలెక్టరు, అధికారులందరికీ కంప్లైంటు చేసిందెవరని, ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చింది సోమిరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలు కాదాని ప్రశ్నించారు. క్వాట్జ్ దోపిడీ బహిర్గతమయ్యాక పత్రికల్లో వచ్చాక టీడీపీపై నిందలేస్తూ దొరికిపోయింది ఎవరో కూడా అనిల్ సమాధానం చెప్పాలన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో నల్లపురెడ్డి, నేదురుమల్లి కుటుంబాలున్నా, వెంకట్‌రెడ్డి, ఏసీ సుబ్బారెడ్డి, సంజీవరెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, ఎల్లసిరి శ్రీనివాసులరెడ్డి లాంటి వారు పనిచేసినా, ఏ పార్టీలో అధికారంలో ఉన్నా ఇలాంటి దోపిడీలు చేయలేదన్నారు. వైసీపీ వచ్చాక వేల ఎకరాల్లో రిజర్వ్ ఫారెస్టు ప్రభుత్వ భూమలు మూసేసింది, మైన్‌లకు ఎన్విరాన్‌మెంటు క్లియరెన్స్ ఉన్నా అనేక నిబంధనలతో వేధిస్తూ అపేసిందన్నారు. కలెక్టర్ హరినారాయణన్ నిజాయితీపరుడని అందరికి ఆదర్శప్రాయుడగా ఉన్న ఆయన నేడు క్వాట్జ్ విషయంలో వేలకోట్ల అవినీతికి మూల కారకులుగా మారిపోవడం బాధాకరమన్నారు. ఎస్పీ నుండి ఎస్ఐల వరకు, కలెక్టర్ నుండి విఆర్వోల వరకు వైసీపీకి ఏజెంట్లుగా మండిపడ్డారు. జిల్లా నుంచి సీఎం వద్దకు అపాయింట్‌మెంటు లేకుండా వెళ్ళగలిగేది అనిల్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు మాత్రమేనని, క్వాట్జ్ అవినీతిపై మీ గళంను జగన్‌కి వినిపించడన్నారు. మీసాలు తిప్పుతూ దమ్ము, ధైర్యం గురించి మాట్లాడే అనిల్‌కి చాలెంజ్ విసురుతున్నానని దమ్ముంటే నీకు జగన్‌కి చెప్పాలన్నారు. సీబిఐ దర్యాప్తు కోరమని సీఎంకి విన్నవించాలన్నారు. సైదాపురంలో 150 భారీ హిటాచి మిషన్లు నిరాటంకంగా పనిచేస్తున్నా జిల్లా అధికారుల కళ్ళకు కనపడటం లేదాని కలెక్టర్,ఎస్పీలను ప్రశ్నించారు. అనిల్ నీకు దమ్ముంటే సీబిఐ, ఈడీలకి లేఖ రాయమని, అందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని, విచారణకు డిల్లీకి కూడా వచ్చేందుకు రెడీ అని వారు సవాల్ చేశారు.

## గోవింద నామ స్మరణతో పారువేట ఉత్సవం



బిట్రగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం గోవింద నామ స్మరణతో శ్రీ స్వామి వారికి పారువేట ఉత్సవాన్ని నిర్వహించారు. కొండబిట్రగుంటలో దేవస్థానం నుండి పారువేట మండపం వరకు శ్రీస్వామి వారిని ఊరేగింపుగా మంగళవాయిద్యాలతో, వివిధ రకాల కళా ప్రదర్శనలతో తీసుకెళ్లి పారువేట మండపంలో వుంచి దుష్ట శిక్షణకు ఈ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ దేవస్థానంలో గత 40 సంవత్సరాల నుంచి అనివార్య కారణాల వల్ల జరిగే ఈ ఉత్సవం నిలిచిపోయింది. అయితే ఈ ఏడాది దసరా ఉత్సవాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఉత్సవానికి వెళ్లే మార్గంలో పార్టీలకతీతంగా రైతులతో మాట్లాడి గ్రావెల్ రోడ్డు వేయించి పారువేట మండపానికి మరమ్మతులు చేయించి ఉత్సవాన్ని నిర్వహించేందుకు తోడ్పాటునందించారు. దీంతో ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాన్ని అత్యంత కనులపండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మాజీమంత్రి నారాయణ



నెల్లూరు, అక్టోబరు24 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలో వెలసి ఉన్న శ్రీ వాసవి మాతా కన్యకాపరమేశ్వరి అమ్మవారిని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు పొంగూరు నారాయణ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దశరా శరన్నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకోవటం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం 10వ డివిజన్‌లోని కోదండరామాపురంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయం, బాబు గిరిజన కాలనీలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయాలను ఆయన దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత వారికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనస్వాతగం పలికారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతు రాష్ట్ర ప్రజలు, సంతోషంగా పండుగ జరుపుకోవాలని, తమ పార్టీ అధినేత త్వరలోనే కడిగిన ముత్యంలా జైలు నుండి భయటకి వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాక రమేష్‌రెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధినిగా అన్నపూర్ణాదేవి



**వింజమూరు, అక్టోబర్24, ప్రభాతవార్త :** వింజమూ రు లోని శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆల యంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నపూర్ణాదేవి మహిషాసుర మర్ధినిగా భక్తు లకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు , మహానైవేధ్యం సమర్పించారు. సాయంత్రం ఉభయకర్తలు నడిమూరు భక్తబృందం ఉభ యాన్ని మేళాతాళాలు, భాజాభజంత్రీల నడుమ, బాణా సంచా మోతాల మధ్య కోలాట నృత్యాల నడుమ ఆలయానికిచేరారు. స్వామి వారు- అమ్మవార్లను ప్రత్యేకంగా సుగంధద్ర వ్యాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. మహిషాసుర మర్ధిని కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమాలను ఆలయ అర్చకు లు టి.వి.ఎన్.ఫణిశర్మ, సత్యానారాయణశర్మ, సుబ్రహ్మణ్యంశర్మ, నర్శింహాచార్యులు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## కావలి మండల వైఎస్ఆర్‌టిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా సురేష్, వెంకటేశ్వర్లు

**కావలి రూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త** మండల వైఎస్ఆర్‌టిఎఫ్ నూతన అధ్యక్షులుగా వై.సురేష్, ప్రధాన కార్యదర్శిగా బి.వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.సుదర్శనం, కావలి మండల వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## కిక్కిరిసిన కన్యకాపరమేశ్వరి ఆలయం









## అద్దాల సాయిబాబా మందిరంలో
# వైభవంగా ఆరాధన మహోత్సవం





## రేబాలలో కార్మికులకు విందుభోజనం



**బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో వైసిపి యువజన అద్యక్షులు చిరమణ సురేష్‌బాబు కార్మికులతో కలిసి దసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు విందు ఏర్పాటు చేసి స్వీట్ బాక్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విజయదశమి పురస్కరించుకొని కార్మికులతో నాస్వగ్రహంలో కార్మికులతో కలిసి విజయదశమినిన సంతోషంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు, కార్మికులకు ఆయన ప్రత్యేకంగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## షిర్డీ సాయిబాబా మందిరంలో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



**బిట్రగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని రాజ వీధి నందు గల స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిసాయి. ఉత్సవాలలో చివరి రోజైన అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్ధిని అలంకారంతో సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, మంగళ హారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఏడాది అమ్మవారి అలంకరణతో పాటు కొత్తగా దాతల సహకారంతో బొమ్మల కొలువును కూడా ఏర్పాటు చేశారు. మహిషాసుర మర్ధిని దేవి అలంకరణ, పూజలకు ఉభయకర్తలుగా మానికల సుబ్బరామయ్య, లలితమ్మ దంపతులు, పాశం వేణు, రాజేశ్వరి దంపతులు వ్యవహరించారు. సాయిబాబా మందిరంలో మంగళవారం సాయిబాబా మహా సమాధి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనందసాగర్ ఆధ్వర్యంలో సాయిసేవకులు పాల్గొన్నారు.

## పేద గిరిజన వధూవరులకు వివాహం జరిపించిన ఓగిరాల



**కావలి రూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ నడింపల్లి గిరిజన కాలనీకి చెందిన పేద గిరిజన వధువు, వరుడు అంజలి, రాపూరు నరసింహులకు మంగళవారం కావలి ఎయంసి డైరెక్టర్, ముందర పొట్టెమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ఓగిరాల సుధాకర్ దగ్గరుండి శ్రీ ముందర పొట్టెమ్మ సన్నిధిలో వివాహం జరిపించారు. 13 వేల రూపాయల నగదు, పెళ్లికి కావాల్సిన వస్తువులు, బస్తా బియ్యం ఓగిరాల సుధాకర్ వారికి అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఆయన గతంలో కూడా తల్లి సన్నిధిలో తన స్వీయ నిధులతో వివాహాలు జరిపించి భక్తుల, ప్రజల అభిమానాన్ని పొందారు కూడా. అంతేకాకుండా ముందర పొట్టెమ్మ తల్లి సన్నిధికి వచ్చే భక్తులకు తన వంతు సాయం చేస్తుంటారు. ఆలయ కమిటీ సభ్యులు పులగం రామారావు, సభ్యులు కూడా నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా ఓగిరాల సుధాకర్‌ని, ఆలయ కమిటీ సభ్యుల్ని భక్తులు, ప్రజలు అభినందించారు. అనంతరం నూతన వధూవరులు, వారి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పవిత్ర డెంటల్ వైద్యశాలని ప్రారంభించిన దివాకర్ దంపతులు



**కావలి రూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త** కావలి క్రిస్టియన్‌పేట 4వ లైన్ ఓబయ్య హాస్పిటల్ పక్కన డాక్టర్ పవిత్ర నూతనంగా ఏర్పాటు చేసిన పవిత్ర డెంటల్ వైద్యశాలను పిఎబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.డి.డి.దివాకర్, ఆయన సతీమణి జమునారాణిలు ముఖ్యఅతిధులుగా హాజరై మంగళవారం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏగూరు చంద్రశేఖర్ సహకారంతో ఆయన కుమార్తె దంత వైద్య నిపుణులు డాక్టర్ పవిత్ర ఈ వైద్యశాలను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పవిత్రకు జి.డి.డి.దివాకర్, జమునారాణిలు ఆశీస్సులు అందజేశారు. అనంతరం డాక్టర్ జి.డి.డి.దివాకర్ దంపతులను, కావలి ఏరియా వైద్యశాల మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ కె.సుబ్బారావును, అతిధులను దుశ్శాలువలతో డాక్టర్ పవిత్ర ఘనంగా సత్కరించారు.

## యువగళం చైతన్య రథాన్ని ప్రారంభించిన దగుమాటి కృష్ణారెడ్డి




**కావలి, అక్టోబరు 24 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌పై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువగళం చైతన్య రథాన్ని మంగళవారం కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆయన నివాసం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసిన విధానాన్ని ప్రజలకు తెలియజేసి వారందరిని చైతన్యపరచాలని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో జరుగుతున్న అవినీతి తెలియజేసి ఆ పార్టీ పాలనను అంతం చేయడానికి మండవ వెంకట్రావు యువగళం చైతన్య రథాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ రాష్ట్రం కోసం, ప్రజల కోసం తీసుకున్న నిర్ణయాన్ని చూసి అయినా రాష్ట్రంలోని మేధావులు, ప్రజలు రానున్న ఎన్నికలలో ఒక మంచి ఆలోచనతో తెలుగుదేశం పార్టీని గెలిపించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని చేసుకోవాలని తెలిపారు.

## కాలిబూడిదైన గిరిజనుడి గూడు



**జలదంకి, అక్టోబర్24, ప్రభాతవార్త:** దసర పండుగపూట అందరు పూజలు పునస్కారాలతో నిమగ్నమై సంబరాలు జరుపుకుంటున్న వేళ పాపం ఓగిరిజన కుటుంభ గూడు కాలిబూడిదై పిల్లలు పెద్దలు వీదినపడ్డవైనంపై కాలనీమొత్తం విషాదవదనంలో పడిపోయింది. ఈఅగ్ని ప్రమాదం జలదంకి మండలం తిమ్మసముద్రం గ్రామ అంబేత్కర్ గిరిజన కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. దీనికి సంబందించి భాదిత కుటుంబం కాలనీ వాసులు తెలపిన కదనంమేరకు. కాలనీలో రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద తలపల దుర్గాప్రసాద్, స్వాతిల కుటుంబం రోజు మాదిరె వేరే గ్రామానికి కూలిపనులకు తరలివెళ్ళారు. అయితే ఉన్నట్లుంటి మద్యాహ్నసమయంలో గుడెసెనుంచి ఒక్కసారిగ మంటలు రేగాయి. ఉలిక్కిపడిన కాలనీవాసులు పరుగునవచ్చి ఆర్పే పనిలోపడ్డారు. అయితే అప్పటికే ఆలస్యమై గుడిసె పూర్తిగ కాలిబూడిదైంది. దీంతో గేదె కొనుగోలుకై సోమవారం అప్పుగ తెచ్చివుంచిన 50వేల నగదు కాలిపోయింది. మంచాలు, బైక్‌తోసహా ఇంటి సామాన్లన్నీ అగ్నికి ఆహుతైనాయి. బందువులద్వారా విషయం తెలుసుకున్న దుర్గాప్రసాద్, స్వాతీలు పరుగునవచ్చి చూసి అబోదిబోమన్నారు. ఇద్దరు చిన్నారులను అక్కునచేర్చుకొని బోరునవిలపించా రు. పరిస్తితిపై కుమిలిపోయారు. అగ్నిప్రమాద వార్త విన్న గ్రామ సర్పంచ్ రావి ప్రసాద్‌నాయుడు హుటాహుటిన కాలనీకి వెళ్ళి పరిశీలించారు. వెంటనే సమాచారాన్ని తహసిల్‌దార్ తదితర అదికారులకు సమాచారమిచ్చారు. దీంతో వి.ఆర్.ఒ వై శివప్రసాద్, గ్రామ వి.ఆర్.ఎలు కాలనీకి వెళ్ళి చూశారు. ప్రమాదానికి కారణాలను అడిగితెలుసుకున్నారు. స్టౌవ్‌నుంచి మంటలురేగాయని నిర్ధారించారు. ఏదైతేనేమి షుమారు 3లక్షలవరకు నష్టంవాటిల్లిందని అంచనావేశారు. బాదిత కుటుంబం కష్టాలుతెలిసిన సర్పంచ్ ప్రసాద్‌నాయుడు వెంటనే స్పందించి 10వేల రూపాయల ఆర్దికసాయం చేశారు. వి.ఆర్.ఒ కూడా తనవంతు సాయంగ వెయ్యి రూపాయలు, బస్తా బియ్యం అందజేశారు. ప్రమాదం, ఆకుటుంబం దీనస్తితిని గూర్చి ఉదయగిరి నియోజకవర్గ వై.సి.పి సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి దృష్టికి సర్పంచ్ తీసుకువెళ్ళి వివరించాడు. అన్ని విధాలా అకుటుంబాన్ని అదుకోవాలని విజ్ఞప్తిచేశారు. స్పందించిన మేకపాటి నేను వస్తాను వారిని ఓదార్చి ఆదుకుందామని హామీయిచ్చారు.

## ఘనంగా విశ్వక్సేన ఆరాధన



**కోవూరు, అక్టోబర్24 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో స్వామివారి కుంబప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ప్రాత:కాలమునే రుత్వికులు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాహనం, జలాధివాసం, కుంభారాధన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, దేవస్థాన వాస్తు సిద్ధాంతి పరాంకుశం అనంత పద్మనాభ ప్రసాద్ స్వామి, దేవస్థాన అర్చకులు శ్రీకాంతాచార్యులు , శ్రీనివాసాచార్యులు, కృష్ణమాచార్యులు, రాఘవాచార్యులు , నాగరాజు స్వామి, శేఖర్‌స్వామి, రుత్వికులు అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాటంరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శిఖర కలశాలకు ప్రత్యేక పూజలు

**కోవూరు, అక్టోబర్24 ప్రభాతవార్త** : కోదం డరామ స్వామి దేవస్థానంలో మంగళవారం సాంప్రదా యబద్ధంగా ఏర్పాటు చేసి నూతన శిఖర కలశాలకు రుత్వికులు ప్రత్యేక పూజలను అభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటంరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో పాటు, మాజీ సీడీసీ చైర్మన్ కృష్ణారెడ్డి దంపతులు, ఏఎంసీ చైర్మన్ రాధా కృష్ణారెడ్డి దంపతులు భక్తులు పాల్గొన్నారు.



## "వంగవీటి" వివాహవేడుకల్లో జిల్లా జనసేన నాయకులు

**నెల్లూరు, అక్టోబరు24 ప్రభాతవార్త–విద్య** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ వివాహవేడుకలకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ హాజరై నూతన వధూవరులకు పుష్పగుచ్ఛా లు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయవాడ పోరంకిలోని మురళీ రిసార్ట్స్‌లో ఎంతో నిరాడంభరంగా జరిగిన ఈ వివాహ వేడుకల్లో జసేసన అధినేత పవన్‌కళ్యాణ్ పిఏసీ సభ్యులు నాందెడ్ల మనోహర్‌లు హాజరు కాగా జిల్లా నుండి గనుకుల హాజరై నూతన వధూవరులు వంగవీటి రాధాకృష్ణ, పుష్పవల్లిలను ఆశీర్వదించారు.



## కనకదుర్గమ్మని దర్శించుకున్న చెన్నకేశవనాయుడు దంపతులు



**కావలి, అక్టోబరు 24 ప్రభాతవార్త** కావలి రైల్వే స్టేషన్ సమీపంలో వేంచేసియున్న శ్రీ కనకదురమ్మ అమ్మవారి ఆలయంలో జరుగు తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో శ్రీనిధి ల్యాండ్ డెవలపర్స్ అధినేత వేముల చెన్నకేశవనాయుడు, ఆయ న సతీమణి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధ్యక్షులు పల్లపు మోహన్, సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిషాసుర మర్దిని అలంకారంలో వున్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ అధ్యక్షులు పల్లపు మోహన్, సభ్యులు కేశవనాయుడు దంపతులను దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి తీర్ధప్రసాదాలు అందజేశారు.

## వైసీపీ అరాచకాలను ప్రచారం చేయండి

**నెల్లూరు అక్టోబర్ 24, ప్రభాతవార్త–వైద్యం** జగన్‌మోహన్‌రెడ్డి ఆయన వర్గం చేస్తున్న అరాచకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపుకి కృషి చేయాలని టీడీపీ జిల్లా నేతలు కోరారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాయలంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జిల్లా ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలన, భవిష్యత్తు గ్యారెంటీ



బాబు ష్యూరిటీ కార్యక్రమ నిర్వహణ, నియోజకవర్గాల వారీగా సర్వసభ్య సమావేశాలు, జిల్లాలో నెలకొన్న సమస్యలు వాటిపై చేపట్టవవలసిన ఆందోళన కార్యక్రమాలు, తదితర అంశాలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలయ్యాక ఓటర్ వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించాలని, దొంగ ఓట్లకు తావులేకుండా చూడాలని, నవంబర్ ఒకటో తేదీ నుండి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని, నెల్లూరు జిల్లాలో వైసీపీ చేస్తున్న దోపిడీలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీమంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సమావేశంలో వెంకటగిరి, సూళ్ళూరుపేట, కావలి నియోజకవర్గాల ఇన్‌చార్జులు, కురుగొండ్ల రామకృష్ణ, మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఎమ్మెల్యే పరసా వెంకటరత్నయ్య, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్ పోయినది**

SPSR నెల్లూరు జిల్లా, జలదంకి గ్రామము, మండలం దండా నరసారెడ్డి తండ్రి యలమంద రెడ్డి కు సంబంధించిన సర్వే నెం. 773 లో 112.6 చదరపు గజముల ఒరిజినల్ ఇంటి స్థలం డాక్యుమెంట్ నెం.2009/ 2002 కావలి నుండి జలదంకి వెళ్ళుచుండగా మార్గ మధ్యము లో పోయినది. ఎవరికైనా దొరికినయడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.
సెల్: 94930 81878

## పెండింగ్ పనులను పూర్తి చేస్తా



**నెల్లూరు అక్టోబర్ 24, ప్రభాతవార్త–వైద్యం** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నగరంలో ఉన్న పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. మంగళవారం నగరంలోని 4వ డివిజనులో నారాయణ, నగర అధ్యక్షుడు మామిడాల మధుతో పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ గతంలో నగరంలో చేసిన అభివృద్ధి పనులను ఇప్పటి వరకు వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోవడం సిగ్గుచేటన్నారు. తాము అధికారంలోకి వస్తానే వాటిని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాలు



**కావలి రూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం సమీపాన వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ ముందర పొట్టెమ్మ తల్లి సమేత గంగమ్మ తల్లి దేవస్థానంలో నవంబరు 2వ తేది నుండి 4వ తేది వరకు ధ్వజస్తంభ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. మంగళవారం దేవస్థానంలో ఈ కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న విశ్రాంత అటవీశాఖ అధికారి సంజీవరపు, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు గోడపత్రికను, కరపత్రికలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడారు. నవంబరు 1వ తేది అమ్మవారికి పూలలంకరణ తుమ్మలపెంట గ్రామస్తులచే జరుపబడునని తెలిపారు. రాత్రికి మోర్లవారిపాళెం గ్రామం వారిచే శ్రీశ్రీ తిరుపతమ్మ కథ చెప్పబడునని తెలిపారు. 2వ తేది మోర్లవారిపాళెం గ్రామస్తులచే బ్రహ్మంగారి చరిత్ర పూర్తి నాటకం జరుగుతుందని తెలిపారు. రాత్రికి ఒట్టూరు గ్రామస్తులచే నల్లతరంగా వీధి నాటకం ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. 3వ తేది ఒట్టూరు గ్రామస్తుల చేత అమ్మవార్లకు పూలలంకరణ, సాయంత్రం అమ్మవార్ల ఉత్సవం జరుగుతుందని తెలిపారు. 4వ తేది ఉదయం 10 గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం ఒట్టూరు గ్రామస్తులచే భారీ అన్నదాన కార్యక్రమం వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు, ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## అవోపా సేవలు అభినందనీయం



**నెల్లూరు, అక్టోబరు24 ప్రభాతవార్త– విద్య** నగరంలోని స్థానిక స్టోన్‌హౌ స్పే టలోని ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యాల యాన్ని మాజీ మంత్రి పొంగూరు నా రాయణ సందర్శించారు. ఈ సంద ర ంగా అవపోపా నాయకులు, కమిటి స భ్యులు నారాయణను శాలువాతో సత్క రించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతు అవోపా సేవలను కొనియా డారు. భవిష్యత్‌లో మరెన్నో కార్యక్రమాలు చేపట్టి ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం వెంకటేశ్వరస్వామి కళ్యాణం



**వింజమూరు, అక్టోబర్24, ప్రభాతవార్త :**వింజమూరులోని తిరుమలానగర్‌లో వెలసియున్న శ్రీ కలియుగ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం వెంకటేశ్వరస్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. తిరుమల వేదపండితులు, ఆలయ ప్రధానార్చకులు తిరుమలాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా స్వామివారిని , అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించి సుగంధభరిత పుష్పమాలలతో అలంకరించి కళ్యాణవేదికకు చేర్చారు. ముందుగా సాంప్రదాయ బద్ధంగా పెళ్ళికుమారుడు, పెళ్ళికుమార్తెల వివరాలను తెలియజేస్తూ నిశ్చయతాంబూళ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి వివాహానికి ఉభయకర్తలు చేజర్ల చలమారెడ్డి-మాధవి దంపతులు, కుమారుడు జయంతిరెడ్డి-హర్షిత దంపతులు , వరుణ్‌రెడ్డి లు పట్టువస్త్రాలను అందజేశారు. స్వామివారికి మధుపర్కం సమర్పించి కన్యాదానం చేశారు. ఈ కన్యాదానం వలన తల్లిదండ్రుల ఇరువర్గాలు 10తరాల వారికి మోక్షప్రాప్తి కలుగుతుందన్నారు. కన్యాదానం అన్ని ట్లోకల్లా పవిత్రమైందన్నారు. అనంతరం జీలకర్ర-బెల్లం స్వామివారి శిరసులపై ఉంచారు. అనంతరం మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ముత్యాల తలంబ్రాలతో కన్నుల పండువగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కాసా రాఘవరెడ్డి, రవీంద్రరెడ్డిలు పర్యవేక్షించారు.

## పడారిపల్లిలో వైభవంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 24, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 23వ డివిజన్ పడారుపల్లి శ్రీ కళ్యాణం వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వెంకటేశ్వరస్వామి జన్మదిన మహోత్సవంలో భాగంగా దసరా సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి(ఒరిస్సా) ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ గౌరి, మండల జేసీఎస్ కన్వీనర్ సురేష్‌రెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ విజయభాస్కర్‌రెడ్డి, డివిజన్ ఇన్‌ఛార్జి పుల్లారెడ్డి, క్లస్టర్-2 పాముూరు మల్లికార్జునరెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి, అన్నపరెడ్డి శేఖర్‌రెడ్డి, గోవింద స్వామి, మాలధరించిన స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గాదేవి అలంకారంలో అమ్మవారు

**కోవూరు, అక్టోబర్22 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గాదేవి దేవస్థానంలో శరన్న వరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు కనకదుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సంద ర్భంగా అమ్మవారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా క్షీరాధివాసం



**కోవూరు, అక్టోబర్24 ప్రభాతవార్త** : స్థానిక కోదండరామస్వామి దేవస్థానంలో కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా స్థానిక వీరాంజనేయస్వామి దేవస్థానం నుంచి బిందె కలశ ఉత్సవాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక వీరాంజనేయస్వామి దేవస్థానం నుంచి బావిలో నీరును కలశంలో ఏర్పాటు చేసుకుని మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య ఆలయ ప్రాంగణానికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా జలాధివాసం ,గాయత్రి హోమం కార్యక్రమాలను రుత్వికుల



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాటంరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు తీసుకున్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో అమ్మవారు



**కోవూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగు తున్నాయి. మంగళవారం ప్రాతఃకాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్‌శర్మ ఆధ్వర్యంలో పంచా మృతా భిషేకం, లలితా సహస్రనామ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధల తో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ఉభ యకర్త లుగా ఆలూరు వెంకటరామిరెడ్డి జ్ఞాప కార్థం సతీమణి ఇంది రమ్మ కుటుంబ సభ్యులు వ్యవ హరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసు లురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, రుత్వికులు శేఖర్‌స్వామి, సతీష్‌స్వామి, భక్తులు ఉన్నారు.

## వైభవంగా భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి జన్మదినం



పెంచలకోన(రాపూరు), అక్టోబరు24 ప్రభాత వార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమ నిర్వహకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం మణిద్వీపమహా సంస్థానంలోని శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహాసరస్వతీ దేవి, శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్లకు విజయేశ్వరీ దేవితన స్వహస్తాలతో పాలు,పెరుగు,తేనే.నెయ్యి, పంచదార, పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతోఅభిషేకం నిర్వహించి పలు రకాలైన హరతులను సమర్పించారు. అనంతరం ఆశ్రమంలోని యాగశాలలో ప్రత్యేకంగాసర్వదేవతా మంత్ర సూక్త హోమం నిర్వహించి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి మహా పూర్ణాహుతిని హోమగుండంలో సమర్పించారు. ఈ దినం అమ్మ జన్మదినోత్సవం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాలు, వివిధ రాష్టాలు,పలుదేశాల నుండి ఆశ్రమానికి చేరుకోని అమ్మవారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అమ్మ అశీర్వాదం పోందారు.మధ్యాహ్నంపెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మ జన్మదినోత్సవం సందర్భంగా పెదలకు వస్త్రదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆశ్రమ నిర్వాహకులు పులిపాటి రేవతమ్మ,పులిపాటి బాస్కర రావు, పులిపాటి విజయ భరత్, పులిపాటి విజయ గోకుల్, పులిపాటి విజయ సింధు, పులిపాటి విజయ సౌమ్యలు పర్యవేక్షించారు.

## సరస్వతిదేవి అలంకారంలో చాముండేశ్వరి దేవి



కోవూరు, అక్టోబర్24 ప్రభాతవార్త : కోవూరులోని బుద్దివారి వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో శ్రీ శరన్నవరాత్రి సందర్భంగా మంగళవారం ఆలయంలో కలశ స్థాపన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శినమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా శాంతిహోమం కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు.

## మహాషాసురమర్ధిని అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు, అక్టోబరు 24 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రాతఃకాలమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజల్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం అమ్మవారు మహాషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కాపువీధి ప్రాంతం నుంచి సాంప్రదాయబద్ధంగా కన్నుల పండుగగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ వేషదారణల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాల్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరు కాపువీధి గ్రామస్తులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్తలు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ప్రసాద్ భక్తులు ఉన్నారు.

ఆకట్టుకున్న అమ్మవారి అలంకారం స్థానిక నాగవరపమ్మ దేవస్థానంలో దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం అమ్మవారికి బలిజ సంఘం ఆధ్వర్యంలో నెమలి ఈకలతో అత్యంత సుందరంగా ప్రతి ఒక్కరూ ఆకట్టుకునే విధంగా అలంకరణ చేపట్టారు. ఈ సుందర దృశ్యాలను చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కలుగోళ శాంభవీ దేవి అలంకారాన్ని దర్శించుకున్న భక్తులు



**కావలి, అక్టోబరు 24 ప్రభాతవార్త** కావలి గ్రామదేవత శ్రీ కలుగోళ శాంభవి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ కలుగోళ శాంభవీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి గజవాహన సేవ ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవారికి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కసవరాజు కృష్ణమోహన్, ఆచారపు కర్తలు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## యనమదలలో ముగిసిన విజయదశమి ఉత్సవాలు

**చేజర్ల, అక్టోబర్24, ప్రభాతవార్త :** మండలంలోని యనమదల లో 10రోజులపాటు జరిగిన విజయదశమి ఉత్సవాలు మంగళవారంతో ముగిసాయి. ఈసందర్భంగా యనమదల గ్రామంలో వెలసియున్న శ్రీచింతలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా నవరాత్రులు ఆలయ ఉభయకర్తలు ఘనంగా నిర్వహించారు. శ్రీచింతాలమ్మ అమ్మవారు ఆలయంలో విజయదశమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామునుంచి మహిళలు అమ్మవారి ఆలయాలకు రావడం, దర్శనం చేసుకోవడం , మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు పూలతో చేయడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు భారీగా ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి వెంకటేశ్వర్లు ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చనలతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్థానికంగా ఉన్న గంగమ్మతల్లి ఆలయంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలకు జీవనోపాధి కల్పించడంలో టైలరింగ్ మిషన్లు కీలకపాత్ర మెప్మా సివో అరుణకుమారి



**కావలి, అక్టోబరు 24 ప్రభాతవార్త** మహిళలకు జీవనోపాధి కల్పించడంలో టైలరింగ్ మిషన్లు కీలకపాత్ర వహిస్తున్నాయని మెప్మా సివో అరుణకుమారి తెలిపారు. శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయదశమి రోజు మంగళవారం ప్రవాస భారతీయులు మింది శ్రీనివాస్ సహకారంతో కావలి పట్టణం 39వ వార్డులోని మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఎటువంటి అవమానాలకు గురికాకుండా స్వయం కృషితో ఎవరి పాటికి వారు స్వతంత్రంగా జీవించడానికి కుట్టు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణను వ్యాపారపరంగా వున్న కేంద్రాల్లో నేర్చుకోవాలంటే ఎంతో ఖర్చవుతుందని తెలిపారు. ఈ ఖర్చును నివారించేందుకు శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ పేద, మధ్యతరగతి మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, ఇందుకు ప్రవాస భారతీయులు మింది శ్రీనివాసరావు సహకరించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న దైవ సేవకులు పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు.అనంతరం ఇప్పటికి గత నాలుగు సంవత్సరాలుగా దాదాపు వెయ్యి మందికిపైగా ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి అర్హులైన పేద వారికి పలు సంస్థల సహకారంతో కుట్టుమిషన్లు అందించిన పొన్నగంటి మాధవిని అరుణకుమారి, పాస్టర్ ప్రవీణ్‌కుమార్‌లు అభినందించారు. మూడు మాసాల పాటు శిక్షణ కేంద్రంలో పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికేట్లు కూడా అందజేయడం జరుగుతుందని నిర్వాహకురాలు మాధవి తెలిపారు.

## పేద ఆర్యవైశ్యుడు కుమార్తె వివాహానికి రూ.25 వేల ఆర్థిక సహాయం



**కావలి, అక్టోబరు 24 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన పేద ఆర్యవైశ్యుడు పొన్నూరు శేషగిరి కుమార్తె లక్ష్మి అనూష వివాహానికి ఆర్యవైశ్య నేతలు ఆర్థిక సహాయం అందజేశారు. కావలి ఎవిఎస్ కళ్యాణమండపం వద్ద మంగళవారం పేద ఆర్యవైశ్యుడు పొన్నూరు శేషగిరికి ఆర్యవైశ్య నేతలు 25 వేల రూపాయలు అందజేసి మాట్లాడారు.పేద ఆర్యవైశ్యుడు పొన్నూరు శేషగిరి కుమార్తె లక్ష్మి అనూష వివాహం ఈ రోజు రాత్రి పాముూరులో జరుగుతుందన్నారు. పెళ్లి ఖర్చుల నిమిత్తం ఆర్యవైశ్యులం కలిసి అమ్మాయి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నేతలు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్, కనమర్లపూడి వెంకట నారాయణ, మామిడి రామకృష్ణ, చీదెళ్ల కిషోర్ గుప్తా, పాదర్తి నాగరాజు, పొన్నూరు శ్రీనివాసులు, పబ్బత్తి వెంకట సత్యనారాయణ, గాదంశెట్టి మధుసూదన్‌రావు, నల్లూరు రమేష్, పెట్లగాని రమేష్‌బాబు, ఒరుగంటి రామకృష్ణ, ఒరుగంటి సురేష్‌బాబు, దంతంశెట్టి సుబ్రహ్మణ్యం, ఏల్చూరి వెంకట రవికుమార్, గొల్ల వెంకట సుధాకర్, వెలుగూరి వెంకట ఈశ్వర్, నవీన్‌కుమార్, పెసల వెంకటేశ్వర్లు, గుంట్ల చంగల్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారులకు మేకపాటి చేయూత



**ఆత్మకూరు, అక్టోబర్24, ప్రభాతవార్త** : ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండలం మినగల్లు గ్రామానికి చెందిన తల్లిదండ్రులను కోల్పోయి నానమ్మ వద్ద ఉంటున్న ఇద్దరు చిన్నారులకు ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆర్థికసహాయం అందజేశారు. మినగల్లు ఎస్సీ కాలనీకిచ ఎందిన సూరిపోగు వెంకటేష్-వెంకటరత్నమ్మలు గత కొద్దిరోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందారు. వీరి ఇద్దరు చిన్నారులు అనుశ్రీ, వర్ధన్‌లు తల్లిదండ్రులను కోల్పోయి వారి నానమ్మ సూరిపోగు ఆదిలక్ష్మి దగ్గర ఉంటున్నారు. వారి పరిస్థితిని స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధుల ద్వారా తెలుసుకున్న ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మంగళవారం నెల్లూరు క్యాంప్ కార్యాలయంలో ఆచిన్నారులకు 40వేలు ఆర్థికసాయం అందజేసి చెక్కును వారి నానమ్మకు అందజేసి తన ధాతృత్వానిన చాటుకున్నారు.

## అలంకారంలో అమ్మవారు



**కోవూరు, అక్టోబరు 24 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి శరన్నవరాత్రులు సాంప్రదాయబద్ధంగా సాగుతున్నాయి. మంగళవారం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి మాన్యాసపూరక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహిం చారు. అమ్మవారు మంగళవారం విజయలక్ష్మిదేవి అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గుడివాడ సుధాకర్ , సురేష్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్‌బాబు, సీహెచ్ వెంక టసుబ్బయ్య, మెంటా రమేష్, ఒగ్గు హరి, భక్తులు ఉన్నారు.

## నెల్లూరు రూరల్‌లో కాగితాల మీదే అభివృద్ధి




**నెల్లూరు, అక్టోబరు24 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి కేవలం కాగితాల మీద, వైకాపా నాయకులు వేసే శిలా ఫలకాల మీదే కనిపిస్తుందని, వాస్తవిక పరిస్థితి మాత్రం వేరే విధంగా ఉందని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిశోర్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక ఆపార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రూరల్ ప్రాంతంలో ఎంపీ ఆదాల వేసిన శిలాఫలకం ముందు ఆందోళణ చేపడితే దానికి సమాధానం చెప్పాలింది పోయి తమపై పెయిడ్ బ్యాచ్ అంటూ ఆదాల వర్గీలు ఎదురుదాడులకు దిగటం దారుణమన్నారు. పెయిడ్ బ్యాచ్ అంటే ఇసుక ,గ్రావెల్, అక్రమ రవానా చేస్తూ, ప్రభుత్వ స్థలాలు, పొలాలు ఆక్రమించి, ఎవరో ఒకరికి కొమ్ము కాస్తూ డబ్బులు దండుకునే బ్యాచ్ అని అయితే తమకు అంతటి దయనీయ స్థితి దాపురించలేదన్నారు. నిస్వార్ధంగా ప్రజా జీవితంలోకి వచ్చిన తమ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ తమకు స్పూర్తిదాయకమని, ఇప్పటికే పొట్టేపాలెం, కందమూరు, గొల్లకందుకూరు తదితరప్రాంతాల్లో తానే అనేక అక్రమాలను బయటకు తీసుకురావటం జరిగిందని గుర్తుచేశారు. తనకు రూరల్‌లోని 18 గ్రామాలు అంటే ఏమిటో తెలియదని సమావేశాల్లో నాయకులు ఏద్దేవా చేశారని, అయితే ఆ 18 గ్రామాలతోపాటూ నెల్లూరు రూరల్ ప్రాంతంలోని అన్నీ గ్రామాల్లో ఆదాల వచ్చిన నాటినుండి జరిగిన అభివృద్ధి, అక్రమాలు అన్నింటిపై తాను చర్చకు సిద్దంగా ఉన్నామని స్పష్టంచేశారు. శివారు ప్రాంతాల్లో కనీసం రోడ్లకు ప్యాచ్ వర్కుకూడా వేయని దారులు 85శాతం ఉన్నాయనని,తన వెంట వస్తే అ ప్రాంతాలు మెత్తం చూపిస్తామని వచ్చే ధైర్యం ఉందా అటూ సవాల్ విసిరారు. పొట్టే పాలెం, కందమూరు, గొల్లకందూరు, సౌత్‌మెపూరుల్లో ఇసుక అక్రమ రవాణా సాగుతున్నా అధికారులు ఎందుకు స్పందించటంలేదో అర్ధం కావటం లేదన్నారు. గత ఎన్నికల్లో రూరల్‌లో పోటీ చేసిన తమ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి తరపున అన్నీ ప్రాంతాలు తిరిగానని, ఎక్కడ ప్రజలు అవస్థలు పడుతున్నారలోపూర్తిగా తనకు అవగాహన ఉందన్నారు. గతంలో ఆదాలా ఏ పార్టీలో ఉన్నారో, ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరే ఇతర పార్టీలోకి వెళ్లతారోకూడా ప్రజలకు అర్ధం కావటం లేదని, రోజుకో పార్టీ మారే వారు కూడా తమపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిత్యం కార్లలో కాన్వాయిలల్లో తిరిగే ఆదాలకు ప్రజల సమస్యలు ఎలా అర్ధమౌతాయని, కార్లు పక్కన పెట్టి తమతో సామాన్యులనిలా ప్రయానిస్తే సామాన్యుల సమస్యలు అర్ధం అవుతాయన్నారు. గ్రామాల నిధులు దారి మళ్లించి గ్రామాల అభివృద్ధిని అడ్డుకున్న వైకాపా ప్రభుత్వానికి,నాయకులకు ఓట్లు అడిగే హక్కు లేదని, కొత్తూరు, ఆమంచర్ల ప్రాంతాల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఎవిధంగా అన్యాక్రంతం అయ్యాయో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. అక్కచెరువుపాటులో మట్టి తవ్వకాలు నేటికి ఆగలేదని, వైకాపా నాయకులే సెటిల్మెంట్స్, దందాలు చేస్తూ స్థానికుల నోరు నొక్కుతున్నారని ఆరోపించారు. ఇకనైనా రూరల్ ప్రాంతంలో ప్రజలకు నిజమైన అభివృద్ధిని చేసి చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణవేణి, వీర మహిళలు హైమా, కెఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షులు సుధామాధవ్, నాయకులు జలదంకి రాము, శ్రీను, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.